# సీతారాం ఏచూరికి నివాళులు



కొత్తగూడెం, సెప్టెంబరు22(కెరటం ప్రతినిధి)
సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మరణ సభ సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో జూలూరుపాడు సిపిఎం మండల నాయకులు, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు బోడ వెంకట్ తో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. వీరిలో వలమల చంద్రావు, భానోత్ మధు, పద్దం సుగుణ, బోడ అభిమిత్ర, షేక్ మౌలాలి, జూలూరుపాడు సొసైటీ చైర్మన్ చీమలపాటి భిక్షం, పెరుమాళ్ళ పవన్, ఇస్లాం, భద్రు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులను కలుసుకున్న పూర్వ విద్యార్థి రమేశ




2005 06 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో 2003 04 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థి రమేశ్ తమకు చదువు సంస్కార నేర్పిన ఉపాధ్యాయులను ఆదివారం కలుసుకున్నారు. తాను పదవ తరగతి పూర్తిచేసుకున్న తర్వాత కొందరు ఉపాధ్యాయుల ను మధ్యలో కలిసిన మరికొందరు ఉపాధ్యాయులను దాదాపు 20 ఏండ్ల తర్వాత కలుసుకోవడంతో పూర్వ విద్యార్థి రమేశ్ ఆనందం వ్యక్తం చేశారు.తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు నా వెంటనే ఉంచుకుంటానని అన్నారు.

ఎం.రమేశ్ గాగిరెడ్డిపల్లి, చిగురుమామిడి కరీంనగర్
సెల్ 9963679784

# మరో రెండు రోజులు వర్షం

హైదరాబాద్,సెప్టెంబర్22 (కెరటం ప్రతినిధి)
బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనం ప్రభావంతో గ్రేటర్‌లో ఆదివారం సాయంత్రం పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వాన కురిసింది. రాత్రి 9గంటల వరకు ఉప్పల్ బండ్లగూడలో అత్యధికంగా 2.15సెం.మీలు, లింగోజిగూడలో 1.78, నాగోల్‌లో 1.75 , వనస్థలిపురంలో 1.40సెం.మీల చొప్పున వర్షపాతం నమోదైనట్లు టీజీడీపీఎస్ అధికారులు వెల్లడించారు.

బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనం ప్రభావంతో గ్రేటర్‌లో ఆదివారం సాయంత్రం పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వాన కురిసింది. రాత్రి 9గంటల వరకు ఉప్పల్ బండ్లగూడలో అత్యధికంగా 2.15సెం.మీలు, లింగోజిగూడలో 1.78, నాగోల్‌లో 1.75 , వనస్థలిపురంలో 1.40సెం.మీల చొప్పున వర్షపాతం నమోదైనట్లు టీజీడీపీఎస్ అధికారులు వెల్లడించారు.

# దారా రమేష్‌కు ఘన సత్కారం





కొత్తగూడెం, సెప్టెంబరు22 (కెరటం ప్రతినిధి)
సౌత్ ఇండియా షాపింగ్ మాల్ నూతన బ్రాంచ్ కొత్తగూడెం, విద్యానగర్ కాలనీ నందు ప్రారంభోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా రమేష్ ని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ అధినేత రాజమౌళి ఘనంగా సత్కరించారు. శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దారా రమేష్ మాట్లాడుతూ.. సౌత్ ఇండియా షాపింగ్ మాల్ 37వ కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయడం పట్ల అభినందనలు తెలిపారు.

# పిల్లలను సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉంచాలి




- **విద్యార్థుల భవిష్యత్‌కు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అండగా ఉండాలి ..ఉపాధ్యాయులు**
- **18 ఏండ్లకు ఒకే వేదికపై..**
- **2005 06 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన వంద మంది పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**
- **గురువులకు సత్కారం**

వారందరూ దాదాపు 18 ఏండ్ల క్రితం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసుకున్నారు. ఆనంతరం కొందరు పై చదువులకు వెళ్లారు. మరికొందరు స్వయం ఉపాధిపై దృష్టిసారించారు. ఈ క్రమంలో ఉన్నత చదువులు పూర్తిచేసుకున్న వారు ఉద్యోగాలలో స్థిరపడ్డారు. మరికొందరు స్వయం ఉపాధిలో స్థిరపడ్డారు. దాదాపు 18 ఏండ్లకు వారు ప్రస్తుతం ఉన్న టెక్నాలజీని ఉపయోగించుకుని దాదాపు 3 నెలలు కష్టపడి అందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చారు. వీరితో పాటు తమకు చదువు నేర్పిన ఉపాధ్యాయులను సైతం ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసుకున్నారు.

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005 06 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు ఆదివారం తాము చదువుకున్న పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. 2005 06 లో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు కొందరు ఉన్నత చదువులపై దృష్టిసారించి ప్రభుత్వ ప్రయివేటు ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. మరికొందరు స్వయం ఉపాధి పనుల్లో స్థిరపడ్డారు. ఈ క్రమంలోనే వారిలో కొందరు విద్యార్థులకు వచ్చిన ఆలోచనతో దాదాపు 3 నెలలు కష్టపడి అందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చారు. ఈ సమ్మేళనంలో వారికి చదువు నేర్పిన ఉపాధ్యాయులను కూడా భాగస్వామ్యం చేసుకున్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులు తాము చదువున్నప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.అంతేకాకుండా ప్రస్తుతం వారి కుటుంబ, ఆర్థిక పరిస్థితులను సైతం తమ స్నేహితులతో పంచుకున్నారు. ఆనంతరం పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలను సెల్‌ఫొన్‌లకు దూరంగా ఉంచాలని , చదువుపై శ్రద్ధ పెంచడానికి తల్లిదండ్రులు ఉపాధ్యా యులు అండగా ఉండాలన్నారు. పిల్లలు ఏ రంగంపై ప్రతిభ కనబరిస్తే దానిలోనే ముందుకు వెళ్లేందుకు తల్లిదండ్రులు సహకరించాలని సూచించారు. పిల్లల భవిష్యత్‌కు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. వారు చదువుకునే సమయంలో వారు చేసే మంచిచెడులను గుర్తించి సరైన మార్గంలో నడిచేందుకు సలహాలు సూచనలు అందించి సహకరించాలని చెప్పారు. టెక్నాలజీ వేగంగా విస్తరిస్తున్న ఈ తరుణంలో ప్రధానంగా విద్యార్థులకు సెల్‌ఫోన్ వాడకంపై ఆవగాహన కల్పించాలి. అలా చేయకుంటే పిల్లలు సెల్‌ఫోన్ మత్తులో పడి తమ భవిష్యత్‌ను నాశనం చేసుకుంటారని అన్నారు. అలాంటి సమయంలో వారి నడవడికను గుర్తించి సరైన మార్గం చూపెట్టాలని అన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువా, మొమెంటోను అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత హెచ్ఎం జయప్రద, పూర్వ ఉపాధ్యాయుడు ప్రస్తుతం కొండపూర్ స్కూల్ హెచ్ఎం రవీందర్ రెడ్డి, చీకొటి రమణయ్య, సుధాకర్ రెడ్డి, అశోక్, నిజామొద్దీన్, జ్యోతి, మంజుల, తిరుపతి,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎం.రమేశ్ గాగిరెడ్డిపల్లి, చిగురుమామిడి కరీంనగర్
సెల్ 9963679784